పచ్చందం..
తాళజాతి వనం






ఓల్డ్‌మలక్‌పేట ఈ–సేవ వెనుక భాగంలో ఉన్న తాళజాతి వనం సందర్శకులను ఇట్టే ఆకర్షిస్తోంది. అక్కడ ఉండే చెట్లన్నీ పొట్టిగా, ఇంటి ఆవరణలో పెంచుకునేందుకు వీలుగా ఉంటాయి. 103 దేశాలకు చెందిన తాళజాతి చెట్లన్నీ ఒకే చోట ఏర్పాటు చేయడంతో ఆకర్షణతో పాటు ఆహ్లాదంగా ఉంటుంది. వీటితో పాటు వివిధ దేశాల్లోని సముద్ర తీర ప్రాంతాలలో పెరిగే మొక్కలు కూడా ఈ పార్కులో పెరుగుతున్నాయి. ఉదయం సాయంత్రం ఈ పార్కు సందర్శకులతో కిటకిటలాడుతోంది. వేసవిలో సందర్శకుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. బ్రెజిల్, జర్మని, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, వెస్టిండీస్, ఈస్ట్ ఆసియా మొదలగు దేశాల నుంచి సేకరించిన వివిధ రకాల మొక్కలు ఈ పార్కులో జీవం పోసుకుంటున్నాయి. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సందర్శకులకు ప్రవేశం ఉంటుందని ప్రవేశం ఉచితమని అధికారులు పేర్కొంటున్నారు. – చాదర్‌ఘాట్

నూతన కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులు

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధి తుల్జాభవాని కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఆదివారం జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా రాత్లావత్ శంకర్‌లాల్, ప్రధాన కార్యదర్శిగా టి.శివకుమార్‌రెడ్డి, కోశాధికారిగా నినావత్ జీవన్‌కుమార్ నాయక్, ఉపాధ్యక్షులుగా ఎస్.మురళీకృష్ణ, అనిల్, శంకర్, సహాయ కార్యదర్శిగా జంగయ్య, న్యాయ సలహాదారుడిగా లక్పతినాయక్, శివకుమార్, నమ్యానాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాలనీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.

రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం


రెస్టారెంట్‌లో నుంచి వస్తున్న పొగ

మన్సూరాబాద్: సహారా రోడ్డు బాలాజీనగర్ కాలనీలోని ది ఫుడ్ ట్రైన్ ఫ్యామిలీ రెస్టారెంట్‌లో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. వంటగదిలోని ఎగ్జాస్ట్ ఫ్యాన్ నుంచి మంటలు ఏర్పడి సమీపంలోని ప్లాస్టిక్ ఎయిర్ పైపులకు అంటుకోవడంతో వ్యాప్తించాయి. అప్రమత్తమైన సిబ్బంది, స్థానికులు నీటితో మంటలను ఆర్పేశారు.

రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

మహేశ్వరం: మండల పరిధిలోని నందుపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవి లంద ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి, లందకు మయిలలు తీసి అభిషేకం, హారతి, కుంకుమార్చన, మంత్రపుష్పం, పుష్పాలంకరణను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి గ్రామ పెద్దలు బోనాలు సమర్పించి డప్పు వాయిద్యాలతో శివ సత్తుల పూనకాలు, యువకుల నృత్యాలతో సందడి చేసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డి.నర్సింహ మాట్లాడుతూ ప్రజలందరిని ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని, సకాలంలో వర్షాలు కురిపించి పాడి పంటలు పండే విధంగా ఆశీస్సులు ఉండాలని కోరారన్నారు. ఈ కార్యక్రమంలో దేశపాగ నర్సింహ, బి.రాజు, జగదీష్‌గౌడ్, బి.రవి, ఇజాజ్, ఆర్.రవి, కె.సత్తయ్య, బి.సత్తయ్య, జి.చంద్రయ్య, ఆర్.వెంకటయ్య, ఎ.నర్సింహ, హబీబ్, జంగయ్య, జయేందర్, వెంకటేష్ పలువురు పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలి

కాచిగూడ: కాంగ్రెస్ పార్టీ పదవుల్లో, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని మహిళా కాంగ్రెస్ నేత దేవిరెడ్డి విజితారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మదర్స్ డే సందర్భంగా ఆదివారం బర్కత్‌పురలో ఆమె మాట్లాడుతూ... మహిళలకు ఆమె మదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న చైర్మన్, మెంబర్స్ చైర్ పర్సన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ విషయంలో పార్టీ అధినేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాయనున్నట్లు తెలిపారు.

అలరించిన నృత్య ప్రదర్శన



ఉప్పల్: మాతృదినోత్సవం సందర్భంగా ఆదివారం మినీ శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సైని నృత్యాల గురువు నేహాసింగ్ వాత్సల్యయాత్ర, తదితర ప్రదర్శలతో మెప్పించారు. కళాకారులు శృతికిరణ్, అనన్య, స్వీకృతి, జోషిత, హిరణ్మయి, లోహిత, మహతి, హంసిని, విశాఖ, శ్రీనిధి, శృతి తదితరులు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

రూ.17 లక్షలతో అభివృద్ధి పనులు

బోడుప్పల్: డివిజన్ పరిధిలో రోడ్ల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్ అన్నారు. క్రాంతి కాలనీలో రూ.17లక్షలతో బీటీరోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశలవారీగా 1వ డివిజన్‌లో తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్‌కు ప్రాధాన్యతను ఇచ్చామని, త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

పార్కులను కబ్జాచేస్తే చర్యలు తప్పవు

● ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న హిమపురి కాలనీవాసులు

మన్సూరాబాద్: పార్కులను కబ్జాచేస్తే కఠిన చర్యలు తప్పవని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హెచ్చరించారు. హిమపురికాలనీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి మేరకు ఆదివారం కాలనీలో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. తమ కాలనీలోని పార్కు కబ్జాకు గురైందని, స్థానిక కార్పొరేటర్ సహకారంతో కబ్జాకు పాల్పడ్డారని కాలనీవాసులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అంతేకాక జడ్జెస్‌కాలనీ ఫేజ్–1 కాలనీలోని పార్కు కూడా కబ్జా చేస్తున్నారని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంజయ్యగౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కబ్జాలపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలవాసులు భయాందోళన చెందవద్దని, కబ్జాదారుల నుంచి పార్కు స్థలాలను పరిరక్షిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కబ్జాదారులు, వారికి సహకరిస్తున్న వారిపై చర్యలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, గోపికృష్ణ, బద్రి, రవికిరణ్, సత్యనారాయణరెడ్డి, దత్తంరెడ్డి, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి


వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, కాలనీవాసులు

దిల్‌సుఖ్‌నగర్: ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ (టీబీపీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మురుకుంట్ల రాజేశ్వరశర్మ అన్నారు. ఆదివారం ఆర్‌కేపురం డివిజన్ హరిపురికాలనీలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్, హరిపురి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రషేకేర్ హాస్పిటల్ వైద్యులు పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శశిధర్, కొత్రాసతీష్, బి. ప్రశాంత్, పవన్, తాడేపల్లి వెంకటేశం గుప్తా, యాదిరెడ్డి, వంశీ, నెప్పల్లి శశిధర్ పాల్గొన్నారు.

విశిష్ట కన్‌స్ట్రక్షన్స్ సహకారంతో ..

చైతన్యపురి: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. చైతన్యపురి డివిజన్ సత్యనారాయణపురం కాలనీ పార్కులో విశిష్ట కన్‌స్ట్రక్షన్స్ సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తా, మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకుడు కాచం సత్యనారాయణ, కాలనీ అధ్యక్షుడు కర్నాటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఎస్పీ విజయ్ కుమార్, కాలనీవాసులు సురేష్‌కుమార్, శ్రీకాంత్‌గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


క్రీడా పరికరాలు అందజేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట: వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మూసారంబాగ్ బీజేపీ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. కృష్ణ తులసినగర్ కమ్యూనిటీహాల్లో ఆదివారం కాలనీలు, బస్తీలకు చెందిన యువతకు రూ.2 లక్షల విలువైన క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. యువత, పిల్లలు క్రీడల పట్ల దృష్టి సారించాలని, క్రీడలతో ఆరోగ్యం, శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. మానసిక ఒత్తిడిని దూరం చేస్తుందన్నారు. పిల్లలకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్, సంతోష్, సన్ని, జశ్వంత్, శ్రవణ్, రిషి, ప్రశాంత్, విశాల్ పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నాగోలు: కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్‌రెడ్డి, ఎల్‌బీనగర్ అధ్యక్షులు బోయపల్లి రాములుగౌడ్ పిలుపునిచ్చారు. సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆదివారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 44 పాత కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన నాలుగు కొత్త కోడ్‌లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై జరుగుతున్న పోరాటంలో భాగంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాతరాజు నరసింహ, రమావత్ సక్రు నాయక్, పుజారి శ్రీను, నాగరాజు, సురేందర్, రమేష్, వీరన్న పాల్గొన్నారు.

25న ఆత్మీయ సమ్మేళనం

మలక్‌పేట: హైదరాబాద్ నాంపల్లి ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల 1991–1994 బ్యాచ్ పూర్వ విద్యార్థినులు (తెలుగు మీడియం) ఆత్మీయ సమ్మేళనం చేపడుతున్నట్లు నిర్వాహణ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 25న మలక్‌పేట సూపర్‌బజార్, ముంతాజ్ కాలేజ్ రోడ్ ఉన్న మలక్‌పేట ఉన్నత పాఠశాలలో కార్యక్రమం జరుగుతుందన్నారు.

ఫ్రిడ్జ్ ఏర్పాటు


ఫ్రిడ్జ్‌ను ప్రారంభిస్తున్న సంక్షేమ సంఘం నాయకులు

నాగోలు: వేసవి దృష్ట్యా కొత్తపేటలోని న్యూ మారుతినగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఆదివారం ఫ్రిడ్జ్ వాటర్ సదుపాయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రవి, మురళికృష్ణ, శంకర్, అరుణ్ కుమార్, శ్రీనివాస్ కృష్ణ, శంకర్‌రెడ్డి, సత్తయ్య, వాసు, శ్రీనివాస్, హరిప్రసాద్, ఆశిష్ రావు, రాంచక్రవర్తి, మధుకర్, పనగంటి రవి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.13, వంకాయ రూ.18, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.13, క్యారెట్ రూ.25, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.17, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.35, మునగ రూ.50, కందగడ్డ రూ.80, బీట్‌రూట్ రూ.21, కీర రూ.40, బీన్స్ రూ.125, క్యాప్సికమ్ రూ.47. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి


రోడ్డు పనులను పరిశీలిస్తున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి సూచించారు. డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీ రెండో గేట్ వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. సెంట్రల్‌బ్యాంక్ కాలనీలోని శివాలయం రోడ్డు, సహారా రెండో గేట్ రోడ్డు కలిపి రూ.86.10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. సహారా రెండో గేట్ కాలనీ రోడ్డు పలు కాలనీలకు లింక్ రోడ్డని, రోడ్డుకు ఇరువైపుల ఉన్న నివాసితులు ర్యాంపులను తొలగించుకోవాలని కోరారు. కాలనీల రోడ్లపై పార్కింగ్ చేయకుండా సంక్షేమ సంఘాల ప్రతినిధులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకటరమణ, జీజీ రెడ్డి, సయ్యద్‌జానీ, మల్లికార్జున రెడ్డి, రాఘవేందర్, సత్యపాల్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రవిచంద్ర, రామ్మోహన్, అనిల్ పాల్గొన్నారు.

ఎప్‌సెట్‌లో నారాయణ డే డివిజన్ విద్యార్థుల ప్రతిభ



సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ ఎప్‌సెట్–25 ఇంజనీరింగ్, మెడికల్ (అగ్రికల్చర్) ఫలితాల్లో దిల్‌సుఖ్‌నగర్ నారాయణ కళాశాలల డే డివిజన్ విద్యార్థులు సత్తాచాటారు. ఈ డివిజన్‌లోని కాలేజీలో చదువుతున్న ప్రవీణ్ రాపోలు ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 83వ ర్యాంకుతో మొదటి స్థానంలో నిలిచారు. అదే విధంగా 500లోపు ర్యాంకులు 16 మంది, 1000 లోపు ర్యాంకులు 24 మంది, రెండు వేల లోపు 53 మంది, మూడు వేల లోపు 90 మంది, ఐదు వేలలోపు 144 మంది ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో వెయ్యి లోపు ముగ్గురు. ఐదు వేలలోపు 11 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు కాలేజీ కోర్ డీన్ రాధాకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులతోపాటు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లను ఆయన అభినందించి సత్కరించారు.

కల్యాణం.. కమనీయం !

ఉప్పల్: బీరప్పగడ్డ తేనే లక్ష్మీనృసింహ స్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామివారి కల్యాణోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపు ఆనంద్, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు నాగరాజు, పిట్టల శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, గోవిందకుమార్, జగన్, కొండల్‌రావు, సతీష్ తదితరులున్నారు.

అమ్మను మించిన దైవం లేదు


వృద్ధులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: అమ్మను మించిన దైవం లేదని, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. మదర్స్ డే సందర్భంగా ఆదివారం నాగోలులోని శ్రీ అక్షయ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా పాల్గొని కేక్‌కట్ చేసి స్నాక్స్, ఫ్రూట్స్, చీరలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, నలిని, మణిమాల, అర్చన, పద్మజ, స్వాతి , శ్రీనివాస్, చంద్ర సుధాకర్,సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

హిమపురికాలనీలో..

మన్సూరాబాద్: మాతృమూర్తుల దినోత్సవం సందర్భంగా మన్సూరాబాద్ హిమపురికాలనీలోని జరిగిన కార్యక్రమంలో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని మాతృమూర్తులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల విఠల్‌రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, పోచబోయిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.

రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

నాగోలు: వెలకట్టలేని ప్రేమకు నిలువెత్తు రూపం అమ్మ అని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి అన్నారు. తెలంగాణ రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగోలు స్వాగత్ గ్రాండ్‌లో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మాతృదినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిగా మహిళ సమాజాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

రక్తదాన శిబిరం..

వనస్థలిపురం: రక్తదానం ప్రాణదానంతో సమానమని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజపల్లి నాగమల్లు అన్నారు. మదర్స్ డే సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో హరిహరపురం కాలనీలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంకు వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కట్ట బాలరాజు, సంజయ్‌కుమార్, కిరణ్‌కుమార్, సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, విక్రమ్, సునీత, సుజాత, శ్రీనిత డా.జనార్దన్ పాల్గొన్నారు.




మాతృదినోత్సవంలో పాల్గొన్న శ్రీలతారెడ్డి


రక్తదాన శిబిరంలో పాల్గొన్న లచ్చిరెడ్డి

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9666021515
9912220363
9912220365